# అభ్యంతరం లేదు

– పి.విజయలక్ష్మి

న్యూజెర్సీ కథల పోటీలో రూ.1000,ల బహుమతి పొందిన కథ



"మేం సిద్ధంగా ఉన్నాం. మీ రాస్తే బయలు దేరడమే తరవాయి; మా అభ్యంతరం లేదు" ఫోన్‌లో చెప్పారు మూర్తిగారు.

ఆ ఫోన్‌కాల్ కోసమే ఉదయం నుంచీ యింట్లో అందరం ఎదురు చూస్తున్నాం.

"మరింక ఆలస్యం దేనికి? వెళ్లి వాళ్లని తీసుకు రండి" చెప్పింది నీరజ.

డ్రెస్ చేసుకుని సిద్ధంగానే ఉన్నానేమో, వెంటనే చెప్పులు వేసుకుని బయలు దేరాను ఆటోస్టాండుకి.

కుసుమని చూసుకోడానికి మూర్తి గారూ వాళ్లూ వొస్తున్నారివాళ. పదిహేను యిరవై రోజుల నుంచీ యీ సంబంధం గురించి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాళ్లింటికి నీరజా నేను ఒకటి రెండుసార్లు వెళ్లిరావడం కూడా జరిగింది. మంచి సాంప్రదాయకమయిన కుటుంబం లాగానే తోచింది. మూర్తిగారు జింక్‌లో పనిచేసి రిటైరయ్యేరు. దొండపర్తిలో ఒక మోస్తరు యిల్లుకట్టుకున్నారు. ఆయనకి ఇద్దరబ్బాయిలు; ఒక అమ్మాయి. అమ్మాయి యింకా చిన్నది. పెద్దబ్బాయి రవి పెళ్లికొడుకు. ఏదో ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. మంచి ఉద్యోగమే.

జాతకాలు ముందే చూసుకోవడం, నచ్చడం జరిగింది. అమ్మాయి ఫోటో మూర్తిగారింట్లో అంతా చూడనే చూసేరు. అందరికీ నచ్చినట్లే ఉంది. కట్నకానుకల గురించి ఏమంత పట్టింపులు లేవన్నభావం గతంలో మేము కలిసిన రెండు పర్యాయాలూ మూర్తి గారి మాటల్లో వ్యక్తమయింది. మంచి సంబంధం పెళ్లిచూపుల్లో ఒకరి కొకరు నచ్చితే యిక అభ్యంతరం ఏముంది?

ఆటో ఎక్కి నేరుగా మూర్తిగారింటికి వెళ్లేను. వాళ్లంతా నా రాక కోసమే అన్నట్టుగా సిద్ధంగా ఉన్నారు.

ఓ అయిదు నిముషాలు కూర్చున్నాక "మరింక బయలు దేరదామా?" అడిగేను వినయంగా.

"ఓ యస్ నిరభ్యంతరంగా" నవ్వుతూ తలూపేరాయన.

"ఉండండి.... ఆటోలు తీసుకొస్తాను. మూడు ఆటోలయితే సరిపోతాయా? " అడిగేను.

"నో... నో.. మీరు కూర్చోండి... మా వాడు వెళ్లి ఆటోలు తెస్తాడు. ఆటోస్టాండు మాయింటికి దగ్గరే .. నేనూ నాభార్యా కాక మా రవీ – అదే, పెళ్ళికొడుకూ, మా చిన్నమ్మాయి, మా అన్నయ్యా వదినా బయలు దేరుతున్నాం.... మీరు అలా కూర్చోండి" అని మూర్తిగారు వాళ్ల అబ్బాయిని కేకేసి ఆటోలు తెమ్మని పురమాయించేరు.

వెనుక గదిలోంచి ఓ అబ్బాయి వొచ్చి నమస్కరించి నన్ను విష్‌చేసి ఆటోలు తేడానికి వీధిలోకి వెళ్లేడు.

ఆ అబ్బాయిని పరిశీలనగా చూసి సంతృప్తిగా తల పంకించేను. అబ్బాయి బాగానే ఉన్నాడు. ఒడ్డూ పొడుగూ, హుందాగా ఉన్నాడు. ముఖంలో మర్యాదా మప్పితం ఉట్టి పడుతోంది. కుసుమకి యీడూ జోడూ సరిగ్గా సరిపోతుంది. ఈ సంబంధం కుదిరితే చాలు అనుకుంటూ మనసులోనే దేవుణ్ణి ప్రార్థించేను.

నిజానికి మూర్తిగారి అబ్బాయిని నేను చూడడం యిదే మొదటిసారి ఆమాటకొస్తే మాయింట్లో ఎవరం కూడా చూడలేదు. మేం వొచ్చినప్పుడల్లా అబ్బాయి ఆఫీసుకో, లేదా కేంప్‌కో వెళ్లిపోవడం జరిగింది. పెళ్ళికొడుకు ఫోటో మాత్రం చూపించేరు. అదీ బస్ట్ మాయింటో అందరికీ ఫోటోలో అబ్బాయి నచ్చేడు.

ఆటోలు వచ్చాయి. మూర్తిగారు వాళ్ల అన్నగారినీ వదినగారినీ పరిచయం చేశారు.

"పదండి పదండి" అంటూ బయలుదేరారు మూర్తిగారు.

"అన్నయ్యని రమ్మను రాఘవా" అని ఆటోలు తెచ్చిన అబ్బాయితో చెప్పేరు మూర్తిగారు. నేను గతుక్కుమన్నాను. ఈ కుర్రాడు మూర్తిగారి రెండో అబ్బాయన్నమాట! బహుశా పోలికలు దగ్గరగా ఉండం వల్ల పోల్చలేక పోయేను కాబోలు.. సరే దానికో ముంది – నవ్వొచ్చింది.

ఆ అబ్బాయి వెళ్ళి పెళ్లి కొడుకుని పిల్చుకొచ్చేడు.

పెళ్ళికొడుకుని చూస్తూనే నా ముఖం వెలవెలపోయింది. మెదడు మొద్దుబారిపోయింది. చైతన్యం ఉడిగిన వాడిలా వెర్రిచూపులు చూస్తూ వుండిపోయేను.

ఆ షాక్ నుంచి తేరుకోకముందే యాంత్రికంగా ఆటో ఎక్కేను. నేనూ ఆ అబ్బాయి, అతని చెల్లెలూ ఒక ఆటో. మిగతా వాళ్ళు తక్కిన రెండు ఆటోల్లో సర్దుకున్నారు. ఆటోలు బయలుదేరాయి.

నా గొంతు తడారిపోతోంది. గుండెలో ఎవరో చెయ్యిపెట్టి కెలికినట్టు భారమనిపించింది. ముఖం మీద చెమటలు పదేపదే తుడుచుకోసాగేను.

ఎంత మోసం! మూర్తిగారి మీద

పీకల వరకూ కోపం వచ్చింది. ఆటోలో నా శరీరాన్ని ఆ అబ్బాయి వొళ్లు తాకినప్పుడల్లా ఏవో తేళ్ళూ, జెర్రెలూ ప్రాకినట్టవుతోంది. ఆ అబ్బాయికి రెండు చేతులూ బాగా కురచగా వున్నాయి. బస్ట్ ఫోటోలో అబ్బాయి చేతులు కురచే అనే విషయం గమనించే వీలు లేకపోయింది. చూస్తూ చూస్తూ ఈ అంగవికలుడికి కుసుమని కట్టబెట్టడమా! నా మనసులో తిరస్కారం బుసలుకొట్టింది. ఈ సంబంధానికో నమస్కారం. అసలు ఇందాకే ముఖం మీద ఫెడేల్మని చెప్పెయ్యాల్సింది. అలా ముక్కుసూటిగా చెప్పలేకపోయిన నా బలహీనత మీద నాకే కోపం వస్తోంది. ఆటోలో ఇబ్బందిగా కదలసాగేను. ఆ అబ్బాయి మౌనంగా కూచుని వున్నాడు. మేం కలిసినప్పుడు మూర్తిగారు ఎంత మర్యాదగా మాట్లాడేరు! అంతా వంచన, దగా! పెళ్ళికొడుకు అంగవైకల్యం గురించి మాట మాత్రంగా కూడా ప్రస్తావించకుండా మోసం చేయాలని చూసేరు. నా మనసు ఉడికిపోతోంది.

ఇక ఈ పెళ్ళిచూపుల తంతు నామమాత్రమేనని నిశ్చయానికొచ్చేసేను. ఛస్తే ఈ సంబంధం కుదిరేది కాదు. మొక్కుబడిగా ఈ తతంగం ముగించి తర్వాత ఏదో మిషతో సారీ చెప్పేసి వీళ్ళకో గుడ్‌బై కొట్టేయాలి. ఈ నిర్ణయానికొచ్చేక మనసు కాస్తు తేలిక పడింది.

*   *   *

పెళ్ళికొడుకుని చూస్తూనే ఇంట్లో వాళ్ళ ముఖాలు గంటుపెట్టుకున్నారు. వాళ్ళ ఉత్సాహం జావకారిపోయింది. కొయ్యబొమ్మల్లా వుండిపోయేరు. ఇంట్లోవాళ్ళని పక్కకి పిలిచి "ముందీ తంతు కానివ్వండి, తర్వాత మాట్లాడుకుందాం" అని చెప్పేను. మతులు పోయిన వాళ్ళలాగా నీరజావాళ్ళూ తలలూపేరు.

కాసేపు ఉన్నాక మూర్తిగారూ వాళ్ళూ వెళ్ళిపోయేరు. అప్పుడు ఇంట్లోవాళ్ళు నోళ్ళు పెగిల్చారు. "ఛ... దిక్కుమాలిన సంబంధం... అలాంటివాడ్ని చేసుకునే గతి దీనికేం పట్టలేదు – మీ సంబంధం అక్కర్లేదని ఫోన్ చేసి చెప్పెయ్యండి" అని తీర్మానించేరంతా.

పాపం కుసుమ చిన్న మనసు ఎంతగా గాయపడిందో, ఏమో!

బెరుగ్గా కుసుమ వేపు చూసేను.

"అబ్బాయి నాకు నచ్చేడు నాన్నా... చాలా మంచి మనసు... నాకేం అభ్యంతరం లేదు... మీరు ఆలోచించుకోండి" అంది నెమ్మదిగా, అయినా దృఢంగానే.

బాంబు పేలినట్టు అంతా అదిరిపోయేం.

"నీకేం పిచ్చా... అసలు అబ్బాయిని నువ్వు సరిగా చూసే ఈమాట అంటున్నావా?" అని అరిచేరంతా.

కుసుమ తొణక్కుండా సౌమ్యంగా జవాబిచ్చింది. "చూసే అంటున్నాను... మీరు చూడని కోణంలోంచి కూడా చూసే అవకాశం నాకతను కల్పించేడు. తన గురించీ, తన అంగవైకల్యం గురించీ ముందుగానే తెలియజేస్తూ నాకు ఉత్తరం రాసేడు. ఆలోచించుకొమ్మని అర్థించేడు. అంగవైకల్యం అతని అపరాధం కాదు... ఒడ్డూ, పొడుగూ, అందం చందం, హోదా, పెద్ద ఉద్యోగం, ఆస్తీపాస్తీ వుండి కూడా – కుసంస్కారం అనే అంగవైకల్యం కలవాళ్ళు లోకంలో ఎందరు లేరు? వాళ్ళతో పోల్చి చూస్తే అతని శారీరక లోపం ఆవగింజంత కూడా నాకు కనిపించడం లేదు... నా అభ్యంతరం లేదు. ఇక నిర్ణయం మీదే" అంది నిబ్బరంగా.

"ఇలా మాట్లాడుతున్నది మా కుసుమేనా" అని క్షణకాలం ఆశ్చర్యపోయేను.

"అది కాదు..." ఏదో చెప్పబోయింది నీరజ.

"క్షమించమ్మా! మీరీ సంబంధం వొద్దనుకోడానికి ముందు శాంతను మరిచిపోవడం ఆశ్చర్యంగా వుంది... ఆలోచించండి" అంటూ గదిలోకి వెళ్ళిపోయింది కుసుమ.

శాంత!

మా రెండో అమ్మాయి...

ఏదో చెప్పాలని, చెప్పలేక నీళ్ళు నిండిన కళ్ళతో స్వరపేటిక కదిలిస్తోంది శాంత...

మూర్తిగారు మమ్మల్ని మోసం చేసారనే భావం నా మనసులోంచి ఇప్పుడు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది.

మరింక – అభ్యంతరం ఏముంది కనుక!




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద బోర్డు అనుమతి పొందిన

# ఉబ్బస (ఆస్త్మా) ఆయుర్వేద నివారిణి

Pro. MLN

## సర్వ ఉబ్బస రోగులకు, హైదరాబాద్ చేప మందు

ఆంధ్రప్రదేశ్ నందు అపారమైన సేవలు చేస్తూ అనతి కాలములో తమిళ, ఒరిస్సా, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఉబ్బస రోగుల మన్ననలు పొందుతూ ప్రొ. యమ్.యల్. నిర్మల R.A.M.P. గారు రోగుల సౌకర్యార్థం మృగశిర కార్తె ప్రవేశ దినములైన **8-6-95** తేది ఉదయం **7** గంటల నుండి **9-6-95** తేది సాయంత్రం **7** గంటల వరకు ఈ దిగువ కేంద్రములందు మా ఫార్మశీ నందు తర్ఫీదు పొందిన మా అమ్మకపు ప్రతినిధుల ద్వారా మందు ఇవ్వబడును.

**మందు తయారు చేసే "లైసెన్సు" లేకుండా కల్తీ మందులు ఇస్తూ రోగులను, అధికారులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన "డ్రగ్ లైసెన్స్" చూచి (అడగండి) మందు వాడండి.**

బ్రతికిన చేప మందు రుసుము : రు. 75-00

4 వారములకు (ఒక నెల) సరిపడు ప్రత్యేక మందు రుసుము : రు. 70-00

ఈ వ్యాధితో ఎక్కువగ బాధపడువారు (డాక్టరుగారి) ప్రతినిధుల (Sales Representatives) సలహా మేరకు వ్యాధి తీవ్రతను బట్టి 3 లేక 4 నెలలు ప్రత్యేక చికిత్స మందు వాడవలసి యుండును. (ప్రభుత్వ పన్నులతో సహా)

| | | |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | వీనస్ లాడ్జి, G.T. రోడ్, ఫోన్ : 23236 |
| 2. | విజయనగరం | మురళీ లాడ్జి, గోల్డెన్ కేఫ్ వద్ద, M.G. రోడ్, ఫోన్ : 24232 |
| 3. | విశాఖపట్టణం | హోటల్ జూపిటర్, డాబా గార్డెన్స్, ఫోన్ : 64211 |
| 4. | అనకాపల్లి | హోటల్ రామకృష్ణ, నెహ్రూచౌక్, ఫోన్ : 22452 |
| 5. | అమలాపురం | లాడ్జి శ్రీదేవి, హైస్కూల్ రోడ్, ఫోన్ : 31046 |
| 6. | కాకినాడ | న్యూ వసంత విహార్ లాడ్జి, మైన్ రోడ్, ఫోన్ : 73605 |
| 7. | రాజమండ్రి | లాడ్జి శ్రీనివాస్, శ్యామలా టాకీస్ ప్రక్కన, ఫోన్ : 71261 |
| 8. | తాడేపల్లిగూడెం | హోటల్ శ్రీరామ లాడ్జి, K.N. రోడ్, ఫోన్ : 21199 |
| 9. | జంగారెడ్డిగూడెం | హోటల్ గాయత్రి, R.T.C. బస్టాండ్ వద్ద, ఫోన్ : 5436 |
| 10. | ఏలూరు | హోటల్ అభిలాష, G.N.T.రోడ్, ఫోన్ : 22812 |
| 11. | భీమవరం | హోటల్ సవేర లాడ్జి, వెంకట్రామ టాకీస్ వద్ద, ఫోన్ : 4532 |
| 12. | నరసరావుపేట | భారత్ లాడ్జి, మైన్‌రోడ్, L.B. మార్కెట్ దగ్గర |
| 13. | పిడుగురాళ్ళ | అజంత లాడ్జి, వెంకటేశ్వర మహల్ ప్రక్కన |
| 14. | గుంటూరు | హోటల్ అశోక, నాజ్ సెంటర్, ఫోన్ : 222685 |
| 15. | విజయవాడ | హోటల్ శరణం లాడ్జి, పాత బస్టాండ్ వద్ద, ఫోన్ : 75873 |
| 16. | మచిలీపట్నం | అప్సరా లాడ్జి, ఇంగ్లీష్ పాలెం, బస్టాండ్ వద్ద, ఫోన్ : 23510 |
| 17. | భద్రాచలం | అన్నపూర్ణా లాడ్జి, దేవస్థానం రోడ్, ఫోన్ : 2488 |
| 18. | ఖమ్మం | శ్రీలక్ష్మి లాడ్జి, పోలీస్ క్లబ్ రోడ్, ఫోన్ : 23957 |
| 19. | తిరుపతి | భీమాస్ లాడ్జి, 59 జి. కార్ స్ట్రీట్, ఫోన్ : 20766 |
| 20. | కడప | విష్ణుప్రియ లాడ్జి, సెవన్ రోడ్స్ జంక్షన్, ఫోన్ : 22651 |
| 21. | కర్నూల్ | మీనాక్షి లాడ్జి, పార్క్ రోడ్, ఫోన్ : 20395 |
| 22. | అనంతపురం | హోటల్ అన్నపూర్ణ లాడ్జి, వైశ్యా హాస్టల్ రోడ్, ఫోన్ : 23135 |
| 23. | నెల్లూరు | హోటల్ సుందర్, అరవిందనగర్, మైన్‌రోడ్, ఫోన్ : 27529 |

కర్ణాటక, తమిళనాడు, రాజధాని నగరము లందు 12-6-95 నుండి 13-6-95 వరకు మందు ఇవ్వబడును. ఇతర రాష్ట్రములందు రుసుమును మార్చబడును.

| | | |
|---|---|---|
| 24. | బెంగుళూరు | గుప్తా లాడ్జి, గుప్తా మార్కెట్, కె.జి. రోడ్, ఫోన: 226513I |
| 25. | మద్రాస్ | ఉమా లాడ్జి, 15 ఫస్ట్ మైన్ రోడ్, యునైటెడ్ ఇండియా కాలని, కోడంబాకం, ఫోన్ : 4838279 |

ప్రొ॥ **యం.యల్. నిర్మల** R.A.M.P.

నిర్మల ఫార్మశీ

**బ్రాంచి, నివాసము :** పోరుమామిళ్ళ (పోస్టు) కడప జిల్లా - 516 193. ఫోన్ : 85282

**ప్రధాన కార్యాలయము :** నరసాపురం (పోస్టు), కడప జిల్లా - 516 217. ఆం.ప్ర.

**గుంటూరు నందు త్వరలో మా బ్రాంచి ప్రారంభం**

PROGRES